## మృతుల కుటుంబాలను ఆదుకోవాలి : పద్మాదేవేందర్‌రెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా విద్యుత్ తీగల కింద కట్టిన ఫ్లెక్సీలను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ తగిలి మృతిచెందిన నవీన్, ప్రశాంత్‌ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం.పద్మదేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్‌సమీపంలో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగిస్తుండగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెం నవీన్, పసుల ప్రసాద్ ఫ్లెక్సీలను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడనే మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. ఎలాంటి ప్రోగ్రామ్ జరిగిన విద్యుత్ తీగల కింద ఫ్లెక్సీలు కట్టడం ప్రమాదకరమన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరమని, ఈ సంఘటనకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబరు 26 ప్రభాతవార్త:** పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా వై.విజయేందర్ లివింగ్ స్టన్, కో కన్వీనర్‌గా రాజిరెడ్డి, జిల్లా కోశాధికారిగా సుగుణాకర్, జిల్లా కో చైర్మన్‌లుగా దిగంబర్, రమేష్, శ్రీనివాస్, మధుమోహన్, లిల్లీగ్రేసీ, సునంద, శోభారాణి, మహమ్మద్‌అలీ, జిల్లా కోకన్వీనర్‌లుగా కృష్ణవేణి, పల్లవి, రాజమణి, శ్రీనివాస్, రాణి, వంశీధర్‌రెడ్డి, తన్వీర్ సుల్తానా, కృష్ణాగౌడ్, మహమ్మద్ షఫీ, యాదయ్య, ఈశ్వర్‌గౌడ్, తులసిలను ఎన్నుకున్నట్లు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్‌సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా చైర్మన్ విజయేందర్ లివింగ్ స్టన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి, తమ కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి పవన్

## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
త్యాగాల..పోరాటాల చరిత్ర సిపిఐదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో గురువారం సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేసేదే కమ్యూనిస్టులేనన్నారు. ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తునే ఉంటామని చెప్పారు. 1925 డిసెంబరు 26న ఆవిర్భవించిన సీపీఐ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భూమి, భుక్తి, శ్రామిక వర్గాల విముక్తి కోసం రజాకార్లతో రణం చేసి దున్నేవాడికే భూ నినాదంతో లక్షలాది ఎకరాలు భూమిలేని పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత సీపీఐకి ఉందన్నారు. గత చరిత్ర స్ఫూర్తితో భవిష్యత్ తరాల కోసం ఎర్రజెండా పట్టుకుని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ, ఎఐఎస్ఎఫ్ నాయకులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, గజభీంకర్ బన్సీలాల్, పిట్ల మల్లేశం, హరిఫ్, బెక్కంటి సంపత్, కర్ణాల చంద్రం, జేరిపోతుల జనార్ధన్, బిక్షపతి, వేల్పుల ప్రసన్నకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ ఆవిర్భావం

### రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు బట్టు దయానంద్‌రెడ్డి


మాట్లాడుతున్న బట్టు దయానంద్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, డిసెంబరు 26 (ప్రభాతవార్త):** భారతదేశంలోని పేద వర్గాల అభ్యున్నతి కోసమే సిపిఐ ఆవిర్భవించిందని ఆ పార్టీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు బట్టు దయానంద్‌రెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావడంతో గురువారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలోని ఆరుట్ల భవనం ఎదుట పార్టీ జెండాను ఎగురవేయడంతోపాటు భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యేకత ఉందని, పేద వర్గాల కోసమే పార్టీ ఆవిర్భవించిందన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, తెలంగాణ సాయుధ పోరాటంలోనూ సిపిఐ పార్టీ ఉద్యమం చేసిందని చెప్పారు. భూమిలేని పేదలకు భూమిని అందించాలన్న లక్ష్యంతో పేదల పక్షాన ఉండి ఉద్యమం చేసిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నర్సింహారెడ్డి, సిపిఐ గ్రామ కార్యదర్శి బిక్షపతి, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, నాయకులు మహేందర్‌రెడ్డి, లింగం, కరుణాకర్‌రెడ్డి, ఎల్లయ్య, బిక్షపతి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో సిపిఐ భారీ ర్యాలీ



భారీ ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు కార్యకర్తలు

**నర్సాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం నర్సాపూర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్ ఆధ్వర్యంలో సంబరాలను వైభవోపేతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ కార్యాలయం నుంచి బస్టాండ్ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో టీఎం కాలేఖ్ ముందు నడవగా డప్పుచప్పుళ్ల మధ్య నాయకులు సిపిఐ జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేసి తిరిగి సిపిఐ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కాలఖ్ మాట్లాడుతూ పోరాటాలుచేసి పేదలకు భూములు ఇచ్చిన ఘనత సిపిఐదేనన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో దివంగత కామ్రేడ్ నేత మాజీ ఎమ్మెల్యే చిలుముల విఠల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఐదు పర్యాయాలు గెలుపొంది ఎన్నో భూ పోరాటాలు చేసి పేదలకు పంచి పెట్టాడని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాజాగౌడ్, నాయకులు. మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం సంగారెడ్డిలోని ఆ పార్టీ జిల్లా, పట్టణ కార్యాలయంలో, మార్క్స్ నగర్, మగ్దుమ్‌నగర్, భగత్‌సింగ్ నగర్‌లో జెండాలను జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్‌ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వ తేదీన నల్లగొండ జిల్లాలో జరిగే పార్టీ ఆవిర్భావ ప్రారంభోత్సవ బహిరంగ సభ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య బాబా శోభ గౌడ్, అత్తబి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మహబూబ్‌ఖాన్

# మంత్రి పొన్నం మార్నింగ్ వాక్

### -వీధుల గుండా తిరిగి సమస్యలు తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్


మార్నింగ్‌వాక్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
పట్టణంలో గురువారం ఉదయం రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని పలువీధుల గుండా తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానరహదారిపై జరుగుతున్న నాలా పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రిదృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రూ. 2కోట్లతో జరుగుతున్న బస్టాండ్ సుందరీకరణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించి ప్రయాణికులతో ముచ్చటించారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి....**
పట్టణంలోని అన్నపూర్ణసమేత సిద్దేశ్వరస్వామికి మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రుద్రకవచం సమర్పించారు. అంతకుముందు శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సిద్ధేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నవనీత్‌ను సత్కరిస్తున్న శెట్టి బలజ సంఘం

## బ్యాడ్మింటన్‌లో వెండిపతకాన్ని సాధించిన నవనీత్‌కు సన్మానం

**రామచంద్రాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన బ్యాడ్మింటన్ అంతర్జాయ పోటీల్లో బిహెచ్‌ఈఎల్ ఎంఐజీ కాలనీకి చెందిన నవనీత్ బొక్కా జోడి రెండవ స్థానంలో నిలిచ వెండి పతకాన్ని కైవశం చేసుకోవడంతో శెట్టిబలజ సంఘం బీహెచ్‌ఈఎల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. యునెక్స్-సన్రైజ్‌ల ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో ఈ నెల 17వ తేదీన నుంచి 21వ తేదీ వరకు జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలో భారతీనగర్ డివిజన్ ఎంఐజి కాలనీకి చెందిన నవనీత్ బొక్కా సహచర క్రీడాకారిణి రితికటక్కర్‌తో కలిసి డబుల్ బ్యాడ్మింటన్‌లో వెండిపతకాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో మునీందర్ రావు, శ్రీనివాస్‌రావు, గోపాలకృష్ణ, గణేశ్‌రావు, సూర్య, అర్జున్‌రావు, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపొద్దు

### ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్


మాట్లాడుతున్న రాజగోపాల్‌గౌడ్

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** రెగ్యులర్ ఉపాధ్యాయులను కేజీబీవీలకు డిప్యూటేషన్‌పై పంపొద్దని ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిర్వాహిస్తున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడుతూ ఎస్ఎస్ఏ సిబ్బంది నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నందున రెగ్యులర్ ఉపాధ్యాయులను కేజీబీవీలకు, ఎంఆర్‌సీలకు డిప్యూటేషన్‌పై పంపాలనే ఉత్తర్వులను నిలిపివేయాలన్నారు. అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ 18 సంవత్సరాలుగా వారు శ్రమ దోపిడికి గురవుతున్నరన్నారని, గత ప్రభుత్వం వీరి సేవలను రెగ్యులరైజ్ చేయలేదన్నారు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో మా ప్రభుత్వం రాగానే రెగ్యులరైజ్ చేస్తానని హన్మకొండ సభలో హామీ ఇవ్వడం జరిగిందని, వారిని వెంటనే రెగ్యులరైజ్ చేసి ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల బెనిఫిట్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, జిల్లా బాధ్యులు శివప్రసాద్, వేణుగోపాల్, సత్యనారాయణ, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**కొల్చారం, డిసెంబరు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన పుల్లబోయిన చంద్రకళకు రూ.29 వేలు, భూమ రమేష్‌కు రూ.18 వేలు, తాటి నగేష్‌కు రూ.15 వేల చొప్పున కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శివన్నగారి ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌నుండి మంజూరైన చెక్కులను గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ గాజుబోయిన అశోక్, మండల కోశాధికారి చందాపురం మధుసూదన్ రెడ్డి, అంకమ్మ నర్సింలు, నాగోని శేఖర్ గౌడ్, వడ్ల లక్ష్మీపతి, నాయికోటి రమేష్, పుల్లబోయిన మల్లేష్, మొర శేఖర్, గునుకుల ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

## ఏడుపాయల ఆలయాన్ని అపవిత్రం చేశారు

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో పవిత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయంలో కాంగ్రెస్ జెండాలతో అపవిత్రం చేయడం జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏడుపాయల ఆలయ ప్రాంగణాన్ని కాంగ్రెస్ సభగా, కాంగ్రెస్ కార్యాలయంగా వాడుకున్న ఆ పార్టీ నేత, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అదే విధంగా జిల్లాఅధికారులు కలెక్టర్, ఎస్పీలు బాధ్యత వహించాలన్నారు. దీనికి కారకులైన వారిని శిక్షించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. దేవాదాయ శాఖ అధికారులు స్పందించాలన్నారు. ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి యాత్రికులకు, ప్రయాణికులకు, ప్రజలకు ఇబ్బందికరంగా మార్చారని, కిష్టాపూర్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల ఇద్దరు యువకులు మృతి చెందడం జరిగిందన్నారు. ఈ మరణానికి కారణం సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన సంఘటనలో అల్లు అర్జున్ రాకతో రేవతి మరణించినటువంటి సంఘటనలో అల్లు అర్జున్‌పై ఏ విధంగా కేసు పెట్టడం, ఏయే సెక్షన్లు పెట్టారో, అవే సెక్షన్లు సీఎం రేవంత్ రెడ్డి మీద పెట్టి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని, ఆ కుటుంబాలను ఆదుకొని అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, గోద రాజేందర్, జిల్లా నాయకులు సత్యనారాయణ ముదిరాజ్, యాదవ్, గడ్డం కాశీనాథ్, నాని, ప్రసాద్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంగి క్రీడా ప్రాంగణం అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలోగల క్రీడాప్రాంగణం అభివృద్ధికి నిధులు కేటాయించబోతున్నట్లు పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన క్రీడాప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శరవేగంగా విస్తరిస్తున్న ముత్తంగి గ్రామ పరిధిలో క్రీడాప్రాంగణం ఎంతో అవసరమన్నారు. పచ్చి దీంతోపాటు వివిధ రకాల క్రీడా కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, గడీల శ్రీకాంత్ గౌడ్, సిల్వరి శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి : మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్ డిసెంబరు 26, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ గురుస్వామి దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. సిసి రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అంతేగాక ఏ వార్డులోనైనా సిసి రోడ్లు లేనట్లయితే వెంటనే చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ పరుశురాం రెడ్డి, మున్సిఫల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ. 2 కోట్లు పరిహారం అందించాలి

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**కొల్చారం, డిసెంబరు 26 ప్రభాతవార్త:**
మంగళవారం మెదక్ పట్టణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై కిష్టాపూర్ గ్రామ సమీపంలోని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని పట్టుకోవడం వల్ల మంగళవారం రాత్రి ఇద్దరు యువకులు ప్రవీణ్, ప్రసాద్ కరంట్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ 11 కేవీ హైటల్టేజ్ కింద ఏర్పాటు చేయడమే ప్రమాదకరంగా మారిందని వాపోయారు. ఇటీవల హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన సంఘటనలో హీరో అల్లు అర్జున్ కారణం అని ఎలా జరిగిందో.. ఈ రోజు ఇద్దరు యువకులు చనిపోవడానికి కారణం సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలన్నారు. అక్కడ మృతురాలి కుటుంబానికి రెండు కోట్ల రూపాయల నష్ట పరిహారం ఎలా ఇవ్వడం జరిగిందో, అలాగే ఇక్కడ ఇద్దరు యువకులు మరణించినందున వారికి రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రాగౌడ్, మన్సూర్, సంతోష్, మేఘమాల, మంజుల కాశీనాథ్, నర్సాపూర్ బల్దియా ఉపాధ్యక్షుడు నయీం ఉద్దీన్, సత్యం గౌడ్, ప్రసాద్, షేక్‌హుస్సేన్, మహమ్మద్, సూరారం నర్సింలు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


కొమురవెల్లిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారి కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

### సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

**కొమురవెల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఈనెల 29న నిర్వహించే శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లుచేయాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో పర్యటించి స్వామి వారి కళ్యాణ ఏర్పాట్లను పరిశీలించారు. స్వామి వారి కళ్యాణానికి ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి స్వామివారి కళ్యాణాన్ని విజయవంతగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఈవో బాలాజీ, చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ రాజు, ఆలయ అధికారులు, ధర్మకర్తలు తదితరులు ఉన్నారు.

## కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్

**నర్సాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న కెజిబివి స్పెషల్ ఆఫీసర్ల స్థానంలో ప్రభుత్వం ఉపాధ్యాయుల డిప్యూటేషన్ విరమించుకోవాలని పిఆర్‌టియుటిఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యనాయక్ విజ్ఞప్తిచేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ పని ఒత్తిడి, తక్కువ వేతనంతో కెజిబివి ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాగా సమగ్ర శిక్ష ఉద్యోగుల కోర్కెలు న్యాయమైనవని సమాన పనికి సమాన వేతనం ఉండాలని సుప్రీంకోర్టు గతంలో చాలా సందర్భాల్లో చెప్పిందన్నారు. కాగా నేడు విద్యావ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎమ్మార్సీలలో డీఈఓ కార్యాలయాలలో సమగ్రశిక్షా ఉద్యోగులు సిఆర్పిలుగా ఎంఐఎస్ కోఆర్డినేటర్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా ఇంకా చాలా విభాగాలలో విద్యా వ్యవస్థ సమాచారాన్ని సేకరించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈమేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 16 రోజులుగా సమ్మె చేస్తున్న కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యను పరిష్కరించకపోగా వారి స్థానంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యూటేసన్‌లు వేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను వెంటనే విరమించుకోవాలని,అదువిదంగా సమస్యలను పరిష్కరింపచేసి సమ్మెను విరమింప చేయాలని పిఆర్‌టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎస్ఐ సాతెల్లి సాయికుమార్ మృతి

### -మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

**కొల్చారం, డిసెంబరు 26 ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా బిక్కునూరు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కొల్చారం గ్రామానికి చెందిన సాతెల్లి సాయికుమార్ మృతదేహం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో లభ్యమైంది. దీంతో సాయికుమార్ స్వగ్రామం కొల్చారంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు ప్రతి ఒక్కరినీ కంట తడిపెట్టించాయి. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే సాయికుమార్ మృతిని కుటుంబ సభ్యులు, సన్నిహితులు, గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిన్న వయస్సులోనే ఎస్ఐగా బాధ్యతలు చేపట్టి గ్రామస్థుల మన్ననలు పొందిన సాయికుమార్ అర్థాంతరంగా తనువు చలించడంతో కుటుంబీకులు, స్థానికులు, స్నేహితులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. సాయి కుమార్ మృతి పై కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో ఎస్ఐ సాయికుమార్‌తోపాటు బీబీపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ శృతి, అలాగే సొసైటీ కంప్యూర్ ఆపరేటర్ నిఖిల్ మృతదేహాలు లభ్యం అయ్యాయి. మృతుడు ఎస్ఐ సాయికుమార్‌కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ఎస్ఐ సాయి కుమార్ అంత్యక్రియలు స్వగ్రామమైన కొల్చారంలో నిర్వహించారు.

## విద్యుదాఘాతంతో ఇద్దరు యువకులు మృతి

**కొల్చారం, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెం నవీన్, పసుల ప్రసాద్ ముఖ్యమంత్రి మెదక్‌జిల్లా పర్యటన సందర్భంగా కిష్టాపూర్‌వద్ద ఏర్పాటుచేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని తీసుకెళ్లడానికి వెళ్లారు. ఫ్లెక్సీ సంబంధించిన ఇనుప కడ్డీలను తీసే క్రమంలో అక్కడఉన్న విద్యుత్ తీగలకు తగిలి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో కిష్టాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాల వద్ద కుటుంబ సభ్యుల రోదనలు అందరినీ కంటతడి పెట్టించాయి. సంఘటన స్థలానికి ఎస్ఐ మహమ్మద్‌గౌస్ చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## చోరీ కేసులో ఇద్దరు నిందితులకు రిమాండ్

**మునిపల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త:** చోరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు కొండాపూర్ సిఐ డి వెంకటేష్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం... ఈ నెల 16న హైదరాబాద్ నుంచి కర్ణాటకలోని బస్వకళ్యాణ్‌కు అబ్దుల్ వాజిద్ స్నేహితులతో కలిసి కారులో వెళుతూ మర్గమధ్యలో మునిపల్లి మండల పరిధిలోని తాజ్ రెస్టారెంట్‌లో భోజనం చేసేందుకు ఆగారు. కారులోఉన్న రూ.10 లక్షలను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని అబ్దులఖవాజిద్ మునిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు కొండాపూర్ సిఐడి వెంకటేష్, మునిపల్లి ఎస్ఐ ఎం రాజేష్‌నాయక్ వారి సిబ్బందితో సిసి కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించి హైదరాబాద్ ఓల్డ్‌సిటికి చెందిన మహ్మద్ అలీ ఖురేషి, అబ్దుల్ వహీద్, మొహమ్మద్ రహీంఖాన్ అలియాస్ ఆదిల్‌లు రూ.10 లక్షల దొంగిలించినట్లు గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకుని నగదును స్వాధీనం చేసుకుని గురువారం రిమాండ్‌కు తరలించారు. కేసును చాకచక్యంగా చేధించిన కొండాపూర్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ హనీఫ్, పాండు, సునీల్‌లను డిఎస్‌పి సత్తయ్యగౌడ్ అభినందించారు.


మాట్లాడుతున్న సిఐ వెంకటేష్

## న్యాయవాదులను సన్మానించిన సిపిఎం బృందం



న్యాయవాదులను సన్మానిస్తున్న సిపిఎం బృందం

**సిద్ధిపేట ప్రతినిధి/చేర్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త :**
సిద్ధిపేటజిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శారగొండ జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి మంతురి సత్యనారాయణలను జిల్లా సిపిఎంబృందం గురువారం జిల్లాకేంద్రంలో ఘనంగా సన్మానించింది. ఈసందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ చేర్యాలలో మున్సిఫ్ కోర్టు ఏర్పాటుకు కృషిచేసి సహకరించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు ఆముదాల మల్లారెడ్డి, వెంకటమావో, బండకింది అరుణ్‌గౌడ్‌లున్నారు.

## శబరిమలకు అయ్యప్ప దీక్షాపరులు

**పాపన్నపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన పాపన్నపేట నుంచి గురువారం అయ్యప్పస్వామి దీక్షాపరులు గురువారం శబరిమలైకి పయనమయ్యారు. పాపన్నపేటలోని అయ్యప్ప ఆలయంలో 41రోజులు కఠోరదీక్షలు చేపట్టి జెండాకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో 31మంది అయ్యప్పదీక్షాపరులు ఇరుముడి ధరించి శరణుఘోషలతో శబరిమలైకు బయలుదేరివెళ్లారు. భక్తులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు స్వాములను శబరిమలైకు పంపేం దుకు పెద్ద ఎత్తును తరలివచ్చి స్వాములను సాగనంపారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆకుల విఠల్ దీక్షాస్వాములకు, భక్తులకు అన్నదాన వితరణ నిర్వహించారు. గురుస్వాములు కృష్ణ, సంగమేశ్వర్, రాజు, గణేష్, రామచందర్, రాజాగౌడ్, సురేందర్ తదితర దీక్షా స్వాములు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు కక్షపూరితమే

**-కొమ్ము నవీన్‌కుమార్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొమ్ము నవీన్‌కుమార్

**ములుగు, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు కక్షపూరితంగా ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్‌కుమార్ ఆరోపించారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలో భాగమన్నారు. ప్రజలకు, దళిత గిరిజనులకు అండగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిన హామీలపై ప్రశ్నించినందుకు అక్రమకేసులు పెట్టి అరెస్టులు చేయడం దారుణమన్నారు. అక్రమంగా అరెస్ట్‌చేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదలచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు దాసరి కనకేష్, సుదర్శన్, చంద్రశేఖర్, గోవర్ధన్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## అష్టమ మహామండల పడిపూజ

**చేర్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త :**
చేర్యాలపట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో అష్టమ మహామండల పడిపూజ మహోత్సవాన్ని ఆలయకమిటీ అధ్యక్షులు తాటిపెల్లి శకుంతల ఆంజనేయులుగుప్త ఆధ్వర్యంలో ఆర్మూర్‌కుచెందిన బాల్యంపల్లి సుబ్బారావు గురుస్వామి వైభవంగా నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు ఉదయం పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని వేదికపై గణపతి, లక్ష్మీదేవిసమేత అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తులను ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు. పడిపూజలో అయ్యప్ప నామస్మరణ, భక్తులు ఆలపించిన భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. అయ్యప్ప శరణుఘోషతో ఆలయప్రాంగణం మారుమోగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీ టూర్‌లో పాల్గొన్న విద్యార్థులు



ఇండస్ట్రీ టూర్‌లో పాల్గొన్న విద్యార్థులు

**వర్గల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
వర్గల్ మండలకేంద్రంలోని ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్‌డిసి విద్యార్థులు 55 మంది గురువారం ఇన్ఫోసిస్ సెజ్ క్యాంపస్, పోచారం వద్ద నిర్వహించిన ఇండస్ట్రీ టూర్‌లో పాల్గొన్నట్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.రాధారాణి తెలిపారు. ఈసందర్భంగా ఇన్ఫోసిస్ టీమ్ విద్యార్థులకు రెండు గంటల ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించగా ఇందులో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి, ఇంటర్వ్యూలలో విజయవంతం కావడానికి అవసరమైన సూత్రాలు, భయాలను ఎలా అధిగమించాలో పాఠాలుచెప్పినట్లు తెలిపారు. విద్యార్థులు తమకెరీర్‌పై ఉద్భవించిన సందేహాలను ప్రశ్నలరూపంలో అడిగి సమాధానాలు తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ఇన్ఫోసిస్ 100ఎకరాల సోలార్ పార్కును సందర్శించి ఎంతో ప్రేరణ పొందారని, ఈటూర్ విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి ఎంతో ఉపయోగ పడిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామర్ సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావ ఉత్సవాలు

**తాండూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
భారత కమ్యూనిష్టు పార్టీ(సిపిఐ) ఏర్పాటు చేసి 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం తాండూరులో పార్టీ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు, జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ ఆద్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమ సమాజం కోసం సిపిఐ చేసిన పోరాటాలు విప్లవాల చరిత్రలో నిలిచాయని అభివర్ణించారు. నాయకులు, కార్యకర్తలు చేసిన వీరోచిత పోరాటాలు, త్యాగాలు మానవతవిలువలున్న ఈదేశ ప్రజలందరు గుర్తించి పార్టీని గౌరవించాలని ఆమె పిలుపునిచ్చారు. తాండూరులో కూడ ఎన్నో సమస్యలపై నిరంతరం పోరాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలు దగ్గరుండి జరిపించామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధి కోసం, విద్యార్థులకు మంచి చదువులు అందించేందుకు అంకిత భావంతో కృషి చేశామని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా, పేద మురికి వాడలు, డ్వా క్రా మహిళల కోసం చైతన్యవంతం చేస్తూ వారికి అందుబాటులో ఉండి ఉద్య మాలు చేశామని ఆమె గుర్తు చేశారు.జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్, ము నీర్ అహ్మద్, నాయకులు విజయ్, నర్సింలు, రాజేందర్, రాములు, పుష్ప, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

**-ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసిన మాదాసు శ్రీనివాస్ తదితరులు

**గజ్వేల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇంట్లోకి చొరబడి బలవంతంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను గురువారం ఏఎంసిమాజీచైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిటిసిలఫోరం మాజీవర్కింగ్ ప్రెసిడెంట్, కొండపాక మండలాధ్యక్షుడు నూనెకుమార్, సర్పంచ్‌లఫోరం మాజీ అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డిలు కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్‌పార్టీలో ఉంటూ దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రశ్నిస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన బాధ్యత ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా చురుకైనపాత్ర పోషించారని అన్నారు. అలాగే వైద్యసేవలు మౌలికవసతుల అభివృద్ధిసంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారముతో మాజీమంత్రి హరీష్‌రావు నాయకత్వంలో వైద్య ఆరోగ్యశాఖలో కీలకంగా పనిచేస్తూ గణనీయంగా మార్పులు తీసుకురావడంలో కృషి చేశారని అన్నారు. రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయమని అడుగుతున్న ప్రతి ఒక్కరిపై ఏదో ఒకవిధంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తప్పుడుకేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విషసంస్కృతిని కాంగ్రెస్ తీసుకొస్తుందని మండిపడ్డారు. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇటువంటి బెదిరింపుచర్యలకు భయపడే వారెవరూ లేరన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, నాయకులు ఉమర్, బైరం శివకుమార్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల సమీకృత భవన నిర్మాణానికి శంకుస్థాపన

**దుద్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
దుద్యాల మండలకేంద్రంలో సమీకృత మండలకార్యాలయ భవననిర్మాణానికి జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్, కాంగ్రెస్‌పార్టీ తాలూకా ఇన్చార్జ్ తిరుపతిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. దుద్యాల మండల కేంద్రంలోని రైతువేదిక ప్రక్కన గల 1ఎకరా. 20గుంటల విస్తీర్ణంలో మండల సమీకృత భవనమును 8కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధికనిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, దుద్యాలమండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని, సమీకృత మండలకార్యాలయాన్ని త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఎమ్మార్వో కిషన్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, నందారం ప్రశాంత్, అవుటి శేఖర్, మేర్గు వెంకటయ్య, సిసి వెంకటయ్య, నర్సింలుగౌడ్, శ్రీశైలంగౌడ్, ఖాజ, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం, వేణుగోపాల్, పులిందర్‌రెడ్డి, పోల్కంపల్లి కృష్ణ, సత్యనారాయణ, రవినాయక్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి**

**కొడంగల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, హుస్నాబాద్, దుదా్యల, హకీంపేట్ తదితర ప్రాంతాల్లో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్, ఐజి సత్యనారాయణ, ఎస్పీ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా సిఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గ అభివద్ధికి కోట్లాదిరూపాయలు మంజూరీ చేస్తున్నారని గుర్తుచేశారు. విద్యపరంగా వెనుకబడిన కొడంగల్ నియోజక వర్గంలో ఇంజనీరింగ్ కళాశాల, మెడికల్, వెటర్నరీ, నర్సింగ్ కళాశాలలతో పాటు ఐటీఐ, మహిళా డిగ్రీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరీ చేశారని చెప్పారు. అంతేగాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతిరోజు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. మరోపక్క ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల ఏర్పాటుతో పాటు పాఠశాలల నూతన భవనాలు, అదనపు తరగతిగదుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కొడంగల్ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వికారాబాద్, నారాయణపేట్ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్‌లు రాజేష్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, కొడంగల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పిఏసిఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్తలతో పాటు కాంగ్రెస్ నాయకులు కొడంగల్ నయ్యూం, ఆనంద్‌రెడ్డి, ఆసీఫ్‌ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, టి.భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం

**దుద్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
దుద్యాల మండల కేంద్రంలో నూతన పోలీస్‌స్టేషన్‌ను జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇన్చార్జి తిరుపతిరెడ్డిలతో కలసి ప్రారంభించారు. దుద్యాల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా సి.హెచ్ భరత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గ్రామంలోని పల్లె దవాఖానాను తాత్కాలిక భవనంగా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఉమ్మడి బొంరాస్‌పేట్ మండల పోలీస్‌స్టేషన్ దుద్యాలకు సుమారు 20కిలోమీటర్ల దూరంలో ఉండటం నేరుగా బస్సుసౌకర్యం లేకపోవడంతో బాధితులు, ఫిర్యాదుదారులకు ఇబ్బందిగా ఉండేది. మండలకేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో మండలప్రజలకు, ఫిర్యాదుదారులకు, బాధితులకు సౌకర్యంగా మారింది. పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మల్టీజోన్ ఐజి-2 సత్యనారాయణ, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపుకలెక్టర్ లింగ్యా నాయక్, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ రాజేష్‌రెడ్డి, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఎమ్మార్వో కిషన్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు అవుటి శేఖర్, మేర్గు వెంకటయ్య, నరసింహులుగౌడ్, నరసింహులునాయుడు, ఖాజ, పోల్కంపల్లి కృష్ణయ్య, శ్రీశైలంగౌడ్, పులిందర్ రెడ్డి, యుగంధర్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మనుస్మృతి ప్రతుల దహనం



ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

**హత్నూర, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో, హత్నూర మండలంలోని గుండ్లమాచునూర్ గ్రామంలో గురువారం మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయమోల్లా నర్సింగ్‌రాజ్ మాట్లాడుతూ మనుస్మృతి నేటికీ అనధికారికంగా అమలవుతూ తల్లికి బిడ్డను, భార్యకు భర్తను దూరంచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సాయమొల్ల రాజు, ప్రధాన కార్యదర్శి హృదయరాజన్, ప్రభాకర్, శ్రీనివాస్, విక్రమ్, రవీందర్, యాదయ్య, మహేష్, లింగరాజు, సురేష్ గౌతమ్‌రత్న, నవీన్, లోకేష్, శివశంకర్, బాలు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి మహిళాసంఘాల నిధులపై విచారణ

**కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్**

**ధూళిమిట్ట, డిసెంబరు 26, ప్రభాతవార్త :**
మండలంలోని లింగాపూర్‌గ్రామం ఐక్యసంఘం ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో భారీగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు బయటపడ్డాయని కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధానకార్యదర్శి గద్దల మహేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పేదమహిళలు కష్టపడి డబ్బులు పొదుపుచేసిన నిధులను కొంతమంది పేరుమీద చెక్ రూపంలో చెల్లించినట్లు బ్యాంక్ స్టేట్మెంట్ ద్వారా తేలిందన్నారు. ఐకెపికి సంబంధించిన ధాన్యం కొనుగోలు ట్రక్ షీట్స్, డిఆర్డీఏ ద్వారా చెల్లించిన రూపాయలు రైతుల పేర్లమీద వచ్చిన కమిషన్, లావదేవీలపై జిల్లా అధికారులు స్పందించి డబ్బులు రికవరీ చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**దుద్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
దుద్యాల మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. హకీంపేటలో 78లక్షల వ్యయంతో సమీకృత పాఠశాల, జూనియర్ కాలేజ్, ఐటిఐకు సంబంధించిన భూమికి ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 7 కోట్ల సిఎస్ఆర్ నిధులతో నిర్మించ న్న ఉన్నత పాఠశాల, కళాశాల భవనానికి శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. హకీంపేటలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ ప్రతీక్ జైన్, తిరుపతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. హకీంపేట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సివిల్ అసిస్టెంట్‌సర్జన్‌గా వందనరాజన్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యానాయక్, సిహెచ్ రవీంద్ర నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, సిఎస్ఆర్ ప్రతినిధి మదన్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు గౌడ్, పులిందర్ రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## ఎర్రజెండాను పాడుకుందాం

**రంగారెడ్డి జిల్లాప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
ప్రజాపోరాటాలు నిర్వహించి ఎర్రజెండాను కాపాడుకుందామని విప్లవ పోరాటాల ద్వారా ఎర్రజెండాను పాడుకుందాం. దోపిడీ రాజ్యాన్ని అంతం చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కేంద్రమైన శంషాబాద్, షాబాద్, మహేశ్వరం మండలాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ ప్రాంతాలలో సిపిఐ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం, ఉద్యమాలను గురించి వివరించారు. ఇప్పటికే పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పార్టీ

## యువతి వివాహానికి ఆర్థిక సహాయం

**ధూళిమిట్ట, డిసెంబరు 26, ప్రభాతవార్త :**
మండలంలోని జాలపల్లి గ్రామానికిచెందిన గుండెల్లి సత్తెమ్మ కనకయ్యల కుమార్తె కళ్యాణి వివాహానికి గురువారం మద్దూరు మాజీ జెడ్పీటీసీ సభ్యులు గిరికొండల్‌రెడ్డి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందించగా జాలపల్లి మాజీ ఎంపిటీసి, జనగామజిల్లా యూత్‌కాంగ్రెస్ వైస్‌ప్రెసిడెంట్ చెట్కూరి కల్యాణి కమలాకర్‌యాదవ్ దంపతులు పుస్తెమట్టెలు అందించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ బూర గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ నర్మెట కనకయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సాగర్‌గౌడ్, వార్డుసభ్యులు వెంకటేష్, లతసాగర్, తార జంపన్న, స్వప్నారాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ పేదల ఆరోగ్యానికి భరోసా

**-ఎమ్మెల్యే సునీతారెడ్డి**

**నర్సాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
నిరుపేదలకు వైద్యనిమిత్తం సిఎంఆర్‌ఎఫ్ పేదల ఆరోగ్యానికి ఎంతో భరోసా నిస్తుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీచేశారు. ఈమేరకు నర్సాపూర్ మండలపరిధిలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన డి.అర్జున్ అనారోగ్యానికి గురైనందున ఆయన వైద్యం కోసం 58వేల 500రూపాయలు అవసరం ఉండగా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈసందర్భంగా బాధితుడు అర్జున్ కు సిఎంఆర్‌ఎఫ్ నిధుల నుండి రూ.58,500 మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతులమీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సిఎంఆర్‌ఎఫ్ నిధులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. వారికి ఎటువంటి అనారోగ్యం కలిగినా, వైద్యం చేసుకోవడానికి సిఎంఆర్‌ఎఫ్ నిధులు ఎంతో భరోసానిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో ఎల్లాపూర్ మాజీసర్పంచ్ ఆంజనేయులు, వార్డుసభ్యులు భాగయ్య, మాజీసర్పంచులు కరుణాకర్, సౌమ్యా నాయక్, నాయకులు సుధాకర్‌రెడ్డి, సారశ్రీనివాస్, విఠల్ పాల్గొన్నారు.

## నేటియువతకి కేవల్ కిషన్ ఆదర్శనీయం

**-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు**



కేవల్ కిషన్ 63వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు కడారి నాగరాజు తదితరులు

**నర్సాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
కమ్యూనిస్టునేత మెదక్‌జిల్లా ముద్దుబిడ్డ కామ్రేడ్ కేవల్ కిషన్ నేటి యువ తరానికి ఆదర్శనీయమని సిపిఎంపార్టీ మెదక్‌జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు అన్నారు. గురువారం నర్సాపూర్‌లో కేవల్ కిషన్ 63వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పిన్నవయస్సులోనే ప్రజలపక్షాన నిలబడి పోరాడిన గొప్పవ్యక్తి కేవల్ కిషన్ అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని భూపోరాటాలు విస్తారంగా నిర్వహించారని గుర్తుచేశారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుంటే కేవల్ కిషన్‌ని కొంత మంది, భూస్వాములు కుట్రతో యాక్సిడెంట్‌చేసి పోలంపల్లి వద్ద చంపేశారని తెలిపారు. ఆయన నేటియువతకు ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటియువత ప్రజలకోసం, సమాజంకోసం ముందుకురావాలని కడారి నాగరాజు కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూషణం, రాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**



కేవల్ కిషన్ ముదిరాజ్ 64వ వర్ధంతిని జరుపుకుంటున్న దృశ్యం

**పాపన్నపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
కామ్రేడ్ కేవల్ కిష్ ముదిరాజ్ 64వ వర్ధంతిని గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని భారత్ పెట్రోల్‌పంపు వద్ద మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేవల్ కిషన్ ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముదిరాజ్‌సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ కేవల్ కిషన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల యువజన సంఘం అధ్యక్షులు కిరణ్, గణేష్ ముదరాజ్, ఉపాధ్యక్షులు కర్రెల వెంకట్, ప్రధాన కార్యదర్శి, సంఘం బాధ్యులు బుడాల మాణయ్య, గోపల్, సాగర్, ఏసు, సాయిలు, నవీన్, శ్రీను, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**వర్గల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
ఆటో బోల్తాపడి యువకుడు మృతిచెందిన సంఘటన వర్గల్ మండలం గౌరారం గ్రామశివారులో చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ రుక్కమ్మ తెలిపిన వివరాలప్రకారం ములుగు గ్రామానికిచెందిన ధోరణాల శ్రీకాంత్ (36) బుధవారం మధ్యాహ్నం బయ్యారం గ్రామంలోని వారి బంధువుల ఇంటికి దినకర్మ కార్యక్రమానికి తన ఆటోలోవెళ్ళి తిరిగి రాత్రి ములుగు గ్రామానికి వెళ్తుండగా గౌరారం గ్రామశివారులోని మూలమలుపు వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ గురువారం మధ్యాహ్నం మృతిచెందాడు. మృతుని భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బిజెపి సంస్థాగత ఎన్నికలు షురూ..

**కొనసాగుతున్న బూత్ కమిటీల ఏర్పాటు ప్రక్రియ**

**త్వరలోనే మండల, మున్సిపాల్టీ అధ్యక్ష పదవులకు ఎన్నికలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 26, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లాలో బిజెపి సంస్థాగత ఎన్నికలు బూత్ స్థాయి నుంచి ప్రారంభమైనాయి. మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి నాయకులు అందరు కూడ బిజెపి సంస్థాగత ఎన్నికల్లో పాల్గొంటూ సమావేశాలు ఏర్పాటు చేసి బూత్ స్థాయి కమిటీలను ముందుగా పూర్తి చేస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో, వివిధ మున్సిపాల్టీల్లోనూ బిజెపి సంస్థాగత ఎన్నికలను బూత్ స్థాయిలో ముందుగా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల్లోని వార్డుల్లో బూత్ స్థాయి కమిటీల నిర్వాహనకు ఇన్‌చార్జిలుగ నియమితులై బూత్‌స్థాయి ఎన్నికలు త్వరలోనే పూర్తి చేయటానికి శ్రీకారం చుట్టినట్లు పార్టీ నాయకుల తీరును బట్టి తెలుస్తుంది. ఇక గ్రామాల్లో బూత్ స్థాయి కమిటీల, మున్సిపల్ వార్డుల్లోనూ బూత్‌స్థాయి కమిటీల అధ్యక్షుల ఎన్నికల పూర్తి తరువాత మండల స్థాయిలో మండలాలకు బిజెపి కమిటీలకు అధ్యక్షులను, మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులను ఆయా బూత్ స్థాయి కమిటీల అధ్యక్షులు ప్రతిపాదనలు చేస్తూ పార్టీ అధ్యక్షులను ఎన్నుకోనున్నారు. ఇప్పటి నుంచే బిజెపి మండల అధ్యక్షులను, మున్సిపాల్టీలకు అధ్యక్షులను ఎవరిని ఎన్నుకుంటే (నియమిస్తే) బాగుంటుందని పార్టీ సీనియర్ నాయకులు ప్రయత్నాలు, సన్నాహాలు చేస్తున్నట్లు పార్టీ నాయకుల తీరును బట్టి స్పష్టం అవుతుంది. బిజెపిని మరింత బలోపేతం చేయటానికి బూత్ స్థాయి అధ్యక్షులు, మండల, మున్సిపాల్టీల అధ్యక్షులు కీలకం కానున్నందున పార్టీ నాయకులను పనిచేసే వారికి,పార్టీ కార్యక్రమాలకు సమయం కేటాయించే వారిని గుర్తించి ఎన్నుకోవాలన్న ఆలోచనలో పార్టీ సీనియర్ శ్రేణులు యోచిస్తున్నారు. మండలాల, మున్సిపాల్టీల ఎన్నికల తరువాతనే జిల్లా బిజెపి కమిటీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నట్లు, ఆ తరువాతనే రాష్ట్ర కమిటీ అధ్యక్ష నియామకం జరిగే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నాయకుల నుంచి సమాచారం. కేంద్రంలో బిజెపి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉండటం, తెలంగాణ రాష్ట్రంలోనూ ఇద్దరు కేంద్ర మంత్రులు, పలువురు బిజెపి ఎంపిలు, పలువురు బిజెపి ఎమ్మెల్యేలు ఉండటంతో పార్టీని మరింత బలోపేతం చేయటానికి జాతీయ స్థాయి నుంచి పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయాలని కసరత్తులు చేపట్టాలని సూచనలు అందినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక మండలాల కమిటీల అధ్యక్షులను, మున్సిపాల్టీల్లోనూ చాలా వరకు అధ్యక్షులను కొత్త వారిని నియమించే అవకాశాలు ఎక్కువగానే వినిపిస్తుంది. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లో తీసుకవెళ్లటానికి పార్టీ కోసం కష్టపడే నాయకులను, పార్టీకి కార్యక్రమాలకు సమయం కేటాయించే నాయకులకు అవకాశాలు ఇవ్వాలని పార్టీ కార్యకర్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

అదే విధంగ పార్టీ సీనియర్లకు కూడ బిజెపిని మరింత పటిష్టం చేసే వారికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు బిజెపి సంస్థాగత ఎన్నికలకు రంగం సిద్దమై బూత్‌స్థాయి నుంచి కమిటీల అధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియ ఆరంభమైందని చెప్పవచ్చు. ఇప్పటికే అధ్యక్ష పదవులను ఆశిస్తున్న నాయకులు పార్టీ సీనియర్లను కలుస్తున్నట్లు పార్టీ నాయకుల్లో చర్చలు జరుగుతున్నాయి.

## జనవరి 8నుండి ఆర్పీఎల్ క్రికెట్ టోర్నీ



సమావేశంలో మాట్లాడుతున్న బసన్నపల్లి మల్లేశం

**రామాయంపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
జనవరి 8వ తేదీ నుండి బాలు జొన్నల రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం అవుతున్నట్లు నిర్వాహకులు మల్లేష్ బసన్నపల్లి, ఉమామహేష్‌లు తెలిపారు. గురువారం స్థానిక కళాశాల మైదానంలో రామాయంపేట ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను, టోర్నీ స్పాన్సర్ బాలు జొన్నల చేతులమీదుగా విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 8న ప్రారంభమవనున్న టోర్నీ, జనవరి 19న జరిగే ఫైనల్‌మ్యాచ్‌తో ముగుస్తుందన్నారు. 12 రోజులపాటు, 32 మ్యాచులు జరుగుతాయని వారు తెలిపారు. ఈక్రికెట్ టోర్నీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. లైవ్ టెలికాస్ట్‌తో పాటు, ఐపిఎల్ తరహాలో అన్నిహంగులతో టోర్నీ కొనసాగుతుందన్నారు.
ఈకార్యక్రమంలో క్రికెట్ టోర్నీ స్పాన్సర్ జొన్నల బాలు, ఆర్ఆర్ క్రికెట్‌టీం ఓనర్ రాంకీ, నవతేజ, నాంపల్లి, వికాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రామాయంపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్‌చేసి క్రిస్మస్ వేడుకల్లో మంజీరా సేవాసమితి అధ్యక్షులు మెంగర్తి సుధాకర్ పాల్గొన్నారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో నిరుపేదలకు చీరలతోపాటు గత పది సంవత్స రాల నుండి ఉమ్మడిజిల్లాలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేశానని, ఇక ముందు కూడా పేదలకు తగినంత సహాయ సేవాకార్యక్రమాలు చేయడానికి వెనుకాడనని ఆయన పేర్కొన్నారు. రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నిరుపేదలకు సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకువస్తే తన వంతు సహాయసహకారాలు అందించడంలో వెనుకాడనని, అదేవిధంగా లక్ష్మాపూర్ గ్రామంలో త్వరలో మంజీరా సేవాసమితి ఆధ్వర్యంలో మినీ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని, లైబ్రరీ ఏర్పాటుతో నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## అక్రమ అరెస్టులను నిలిపివేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**చిన్నకోడూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీయే టార్గెట్‌గా సిఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని..అక్రమ అరెస్టులతో భయపెడుతూ తెలంగాణను ఏలాలని చూస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కాముని ఉమేష్‌చంద్ర, నాయకులు జంగిటి శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరులో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.
బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తూ భయపెట్టాలని చూస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరన్నారు. రాష్ట్రాన్ని నిండాముంచడానికే సిఎం రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని ఆరోపిం చారు. ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడం సరికాదన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి సర్కారు అక్రమ అరెస్టులను నిలిపివేయాలని లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు కొండం రవీందర్‌రెడ్డి, మహేష్, లింగం పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**సిద్ధిపేట అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
సిద్ధిపేట అలయన్స్ సేవాకార్యక్రమాలను గురువారం అలయన్స్ ఇంటర్నే షనల్ ప్రెసిడెంట్ సి.బాలచంద్రన్ పరిశీలించారు. సిద్ధిపేట పట్టణంలోని వైశ్యభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఖాజీపూర్‌కు చెందిన నిరుపేద యువతి వివాహం నిమిత్తం స్నేహ అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వ ర్యంలో దాతలు రాజు, శ్రీనివాస్, అంజనేయులు, శివకుమార్‌ల సహ కారంతో పుస్తెలు, మెట్టెలు అందజేశారు. అలాగే ఝాన్సీ క్లబ్ సభ్యురాలు శోభారాణి పెళ్లిచీర, గాజులు, సాయిగాయత్రి క్లబ్ అధ్యక్షురాలు ప్రసన్న, మాధవి, ఉమాలు పెళ్లిసామగ్రిని అందజేశారు. అలాగే ఆంజనేయులు, రాజేంద్రప్రసాద్‌లు ఆర్థికసహాయం అందించారు. అనంతరం రాణి రుద్రమ క్లబ్‌ను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో జిల్లాగవర్నర్ సి.హెచ్.బాల చంద్రం, మాజీ గవర్నర్లు వైకుంఠం, అంతయ్య, హైదారాబాద్, జగిత్యాల ఆలయన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రభుత్వం గూడు మంజూరు చేస్తుంది



ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిర్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లిలో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి, సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు ఇందిర్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు గూడు లేని పేదలకు ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అజ్జుయాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల రాజు యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నాల మల్లేశం, కారోబార్ తిమ్మాపురం శ్రీనివాస్, గాలిపల్లా యేసేఫ్, జెల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అవినీతిని బయటపెడతాం

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
ప్రజలసొమ్మును దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ చైర్మన్ చిట్టా త్వరలోనే బయటపెడుతామని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. పట్ట ణంలోని 14వవార్డు మచ్చవానికుంటలో గాలిపటం ఎగరవేస్తూ 14ఏళ్ల బాలుడు కుంటలో పడి చనిపో వడంతో బాధిత కుటుంబీకులకు సంతాపం తెలిపి రూ.5వేల ఆర్థికసహాయం గురువారం అందించా రు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. సిద్ధిపేట పట్టణంలోని పలుచెరువులు, కుంటలు గుర్రపుడెక్కతో నిండిపో యాయని తెలిపారు. గుర్రపుడెక్కను తొలిగించా ల్సిన మున్సిపల్ పాలకవర్గం, అధికారులు పట్టిం చుకోవడం లేదన్నారు. బతుకమ్మపండగ సమయం లో చెరువులను క్లీన్ చేయడానికి మున్సిపల్ నుంచి ప్రతియేటా లక్షల రూపాయాలు కేటాయిస్తున్నారు తప్ప, క్లీన్‌చేసిన దాఖాలాలు లేవన్నారు. పనులు నిర్వహించకుండానే డబ్బులు కాజేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. చెరువులు క్లీన్ చేయ కపోవడంతోనే అభంశుభం తెలియని బాలుడు గాలిపటం ఎగరవేస్తూ చెరువులో మునిగి చనిపో యాడని ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబా నికి న్యాయం చేయాలని, లేదంటే మున్సిపల్ చైర్మన్ ఇళ్లతో పాటు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. సంఘటన విషయాన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దామోదర రాజ నర్సింహ్మా, జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకెళ్తామన్నారు. చనిపోయిన బాలుని కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చనిపోయిన బాలుని కుటుంబీకులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. సమావేశంలో పార్టీ నాయకులు గ్యాదరి మధు, గయాజుద్దీన్, అనిల్, ఫయాజ్, కుమార్ తదితరులు ఉన్నారు.

## అంబులెన్స్ మంజూరు పట్ల హర్షం




మాట్లాడుతున్న బిఎస్పి నాయకులు

**హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
అక్కన్నపేట మండలానికి ఒక అంబులెన్స్‌ను మంజూరు చేయాలని డిమాండ్ చేయడం వల్లే నేడు ఈ ప్రాంతానికి అంబులెన్సు మంజూరైందని బిఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తమ డిమాండ్, ప్రజల ఆకాంక్ష మేరకు అక్కన్నపేట మండలానికి అంబులెన్స్ మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, వెంకటేష్, సుధాకర్, రాజు తదితరులు ఉన్నారు.

## సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

-మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా

**అక్కన్నపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవ సాయ అధికారి తస్లీమా సుల్తానా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆహారభద్రత మిషన్ మొక్కజొన్నపథకంలో భాగంగా మండలం లోని రైతులకు మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలను సబ్సిడీపై అందించడం జరుగుతుందని, మొక్కజొన్న సాగు చేసుకోవాలనుకునే రైతులు 5కెజిల ప్యాకెట్‌కు రూ.875 చెల్లించాలన్నారు. సబ్సిడీ విత్తనాల కోసం రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ జిరాక్సు పత్రాలను రైతువేదికలలో అందజేసి పొందవచ్చని సూచించారు.

## వైభవంగా స్వాతీనక్షత్రోత్సవం



లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
సిద్ధిపేట మండలపరిధిలోని పుల్లూరుబండ స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో స్వాతీనక్షత్ర ఉత్సవం గురువారం ఘనంగా నిర్వహిం చారు. నరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రతినెల పుల్లూరు స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. స్వామివారికి దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగా చార్య, పొడిచేటి రామకృష్ణమాచార్య, పొడిచేటి శ్రీనివాసాచార్యులు, కలకుంట్ల నచికేత, విజయ్‌కుమార్, ప్రద్యుమ్నుల ఆధ్వర్యంలో పంచా మృతాలతో నవకలశ అభిషేకం, శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ ఆవరణలో సుదర్శన నరసింహహోమం వైభవంగా నిర్వహిం చారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదవితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామనాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడిగా మంతెన రవీందర్

**కొండపాక, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
తెలంగాణ చేనేత ఐక్యవేదిక కొండ పాకమండల అధ్యక్షులుగా కొండపాకగ్రామానికి చెందిన మంతెన రవీందర్‌ను నియమిస్తూ ఆసంఘం జిల్లాఅధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ నియామకపత్రం అయనకు అందించారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పద్మశాలి సమాజం అభివృద్ధికి, చేనేతపరిశ్రమ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

సిఐ పవన్‌కుమార్‌రెడ్డి

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధనేరాలలో స్వాధీనం చేసుకున్న 2ద్విచక్ర వాహనాల వేలంపాట నేడు(శుక్రవారం) నిర్వహించడం జరుగుతుం దని సిఐ పవన్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విడు దల చేసిన ప్రకటనలో నిర్వహించబోయే ఈవేలం ఉదయం 11గంటలకు జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జరుగుతుందని, ఆసక్తిగల వారు వేలంలో పాల్గొని వాహనాలను కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు.

## గురుకుల పాఠశాలను పరిశీలించిన కార్యదర్శి



గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న టిఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ రమణకుమార్

**మునిపల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని లింగంపల్లి గురుకుల పాఠశాలను టిఆర్ఈఐ కార్యదర్శి సిహెచ్ రమణకుమార్ గురువారం పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న డైరెక్టర్ రమణకుమార్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, లేదా అని ఆరాతీసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంచేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని డైరెక్టర్ సూచించారు.

## వైభవంగా అయ్యప్పస్వామి పుష్పరథోత్సవం

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలో శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం నుండి అంగడిపేట హనుమాన్ దేవాలయం వరకు అయ్యప్పస్వామి పుష్పరథోత్సవ కార్యక్రమాన్ని గురువారం అయ్యప్పస్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభ వంగా నిర్వహించారు. పుష్పరథోత్సవ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు పెద్దసంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామస్మరణ చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. గజ్వేల్‌లో అయ్యప్పస్వామి పుష్పరథోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు ఉప్పల మెట్టయ్య, దుర్గాప్రసాద్, బాలేష్, అయ్యప్ప దేవాలయకమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దుర్గం, బిఆర్ఎస్ నాయకుడు ఎన్‌సి.సంతోష్, బొగ్గుల సురేష్, గంగిశెట్టి రాజు, ఎల్లం రాజు, కల్లూరి అశోక్, నిఖిల్, పర్వర్ధ సంతోష్, శ్రీను పాల్గొన్నారు.

## పోలీసు ఠాణాలో ఉమెన్ బర్రాక్



పోలీసు ఠాణాలో ఉమెన్ బర్రాక్‌ను ప్రారంభిస్తున్న డిఎస్‌పి

**సిర్గాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌గ్రామంలోని పోలీసు ఠాణాలో గురువారం జిల్లా ఎస్పి ఆదేశాలమేరకు డిఎస్‌పి వెంకట్‌రెడ్డి ఉమెన్ బర్రాక్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, మహిళా పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో దళితసంఘాల నిరసన ర్యాలీ



అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దళితసంఘాల నాయకులు

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబే ద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరస నగా దళితసంఘాలు గురువారం పట్టణంలో నిర సన ర్యాలీ నిర్వహించారు. మాలమహానాడు, సమ తాసైనిక్‌దళ్, దళితసంఘాల ఆధ్వర్యంలో పట్టణం లోని అంబేద్కర్ భవన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసనర్యాలీ నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు ర్యాలీగా పోలీసు ఠాణాకు చేరుకుని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై ధరఖా స్తును అందచేశారు. భారతదేశ ప్రజల మనో భావాలు దెబ్బతినేలా అమిత్‌షా అంబేద్కర్‌పై అను చిత వ్యాఖ్యలు చేశారని నాయకులు మండిపడ్డారు. దేశ ప్రజలకు బిజెపి క్షమాపణలు చెప్పాలని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్‌చేయాలని డిమాండ్‌చేశారు. కార్య క్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్, సమతాసైనిక్‌దళ్ నియోజకవర్గ కో-ఆర్డినే టర్ రాములు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు మచ్చేందర్, శ్రీనివాస్, దన్‌రాజ్, అంబేద్కర్ స్టడీ సర్కిల్ నాయకులు, మాల ఉద్యో గుల సంఘం నాయకులు, ముస్లింసంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్లోళ్లచంద్రశేఖర్‌రెడ్డి

**మనూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని బాదల్‌గామ గ్రామానికిచెందిన గడ్డమీది రాముగొండ తనయుడి వివాహవేడుకల్లో గురువారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, నాయకులు బ్రహ్మానందంరెడ్డి, గుండేరావ్ పాటిల్, వినోద్, ప్రభు యాదవ్, బిరదర్ దత్తు, సంగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శరణప్ప తది తరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు భరోసా

మండల అధ్యక్షుడు లింగరావు

**కొండపాక, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల సంక్షేమంకోసం పనిచేస్తుం దని కాంగ్రెస్‌పార్టీ కొండపాక మండలాధ్యక్షుడు, మాజీసర్పంచ్ వాసరి లింగరావు అన్నారు. గురువారం దుద్దెడలో బసవరాజ్ పోచవ్వ రూ.60 వేలు, జక్కుల లక్ష్మికి రూ.13వేల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పేదలకు ఆపన్న హస్తంగా సిఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వైద్యఖర్చుల కోసం పేదలు ఆర్థికంగా ఇబ్బ ందులుపడకుండా సిఎంఆర్ ఎఫ్ ఆదుకుం టుందని వివరించారు. కాంగ్రెస్‌ప్రభుత్వం పేదలపక్షపాతి అని, ఇంది రమ్మరాజ్యం అంటేనే నిరుపేదల ప్రభుత్వమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి అనంతుల నరేందర్, గజ్వేల్ సుదర్శన్, మెర్గు ప్రభాస్, మాజీ సర్పంచ్ అరెపల్లి మహదేవ్‌గౌడ్, కొమ్ము మల్లికార్జున్, పంజా చిరంజీవి, అఖిల్, శ్రీనివాస , ఇందిరమ్మ కమిటీసభ్యులు రాజు,కనకరావు, భాస్కర్, నరేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఏఎంసి చైర్మన్

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
గజ్వేల్‌మండలంలోని వివిధగ్రామాలకు చెందిన పలువురికి ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2.40లక్షల చెక్కులను గురువారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ వంటేరు నరేం దర్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ అనా రోగ్యకారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు పెట్టుకున్న గజ్వేల్‌మండలం జాలిగామ గ్రామానికి చెందిన తాళ్ల లావణ్య, మంగలి అరుణ, ర్యాగట్లపల్లికి చెందిన సాయి కుమార్, వేములఘాట్‌కు చెందిన కవితలకు రూ.60వేల చొప్పున చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాలమేరకు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్, జగదేవ్‌పూర్‌మండల కాంగ్రెస్‌పార్టీ అధ్య క్షుడు రవీందర్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, నక్క రాములు, శివారెడ్డి, రమేష్‌గౌడ్, అజ్గర్, అంజి, ఉపేందర్, అరుణ్, దప్పు గణేష్, శ్రావణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువగా అయ్యప్ప ఊరేగింపు

**రామచంద్రాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
ప్రతిసంవత్సరం నియమానుసారం బిహెచ్ఈఎల్‌లో 25న మండల పూజను పురస్కరించుకుని అయ్యప్ప ఊరేగింపును ఈసారి గురువారం కనులపండువగా నిర్వహించారు. అంబారిని ఎక్కి ఆదిదేవుడు కదలిరాగా పంచవాయిద్యాలు నృత్యాలు, శరణుఘోషలతో భెల్ టౌన్‌షిప్ భక్తి పారవశ్యంతో మునిగిపోయింది. భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీనివాస థియేటర్ నుంచి ఊరేగింపు బుధవారం సాయంత్రం 6గంటలకు ప్రారంభం అయింది. అయ్యప్పదేవాలయ గురుస్వామి పరమేశ్వరన్‌పిళ్లై గురుస్వామి ఆధ్వర్యంలో ఊరేగింపు ప్రారంభం అయింది. రాత్రికి అయ్యప్ప ఊరేగింపు ముగిసింది. ఈ కార్యక్రమంలో బెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవి రాజు, ఆయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఎంపివి రమణ, అధికారులు, కమిటీ బాధ్యులు, గురుస్వాములు, మాలధారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ జెండాకు నూరేళ్లు

-డివిజన్ కార్యదర్శి ఆనంద్



సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న డివిజన్ కార్యదర్శి ఆనంద్

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ డివిజన్ సిపిఐ కమిటి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ శతవార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సిపిఐ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభిం చారు. ఈసందర్భంగా సిపిఐ డివిజన్ సహాయకార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు పేదప్రజల హక్కులసాధన కోసం నిరంతరం కృషి చేస్తోందని గుర్తుచేశారు. దున్నేవారిదే భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం నడిపి వేలాదిఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర సిపిఐకి ఉందని ఆనందం వ్యక్తంచేశారు. అవినీతిని రూపుమాపేందుకు దేశంలో ఉన్న 30శాతం యువత ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు దత్తురెడ్డి, చిరంజీవి, ఉప్పాల అశోక్, సతీష్, ప్రేమ్‌కుమార్, ఆలయ్య, లక్ష్యయ్య, పండ్లబండి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న రాకేష్‌షెట్కార్

**సిర్గాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌లో పోలీస్‌పటేల్ బాబూపటేల్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్‌శెట్కార్ పాల్గొన్నారు. నూతనగృహంలోకి ప్రవేశంచేసిన కుటుంబసభ్యులకు రాకేశ్‌శెట్కార్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్‌పాటిల్, శివాజీపాటిల్ గుండేరావు పాటిల్, నాగల్‌గిద్ద మండల యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్‌పాటిల్, నారాయణఖేడ్ మండల యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫి రహిమాన్ ఎన్ఎస్‌యు అధ్యక్షులు సాయి దిగ్వాల్, గంగాధర్ మాస్టర్, అంతుపాటిల్, ధనజపాటిల్, రాముపాటిల్, దివాకర్, వెంకట్, జైవంత్, విఠల్‌రెడ్డి, తుకారాం, హన్మంత్, సంజీవ్, పండరిరెడ్డి, జగదీష్‌లు పాల్గొన్నారు.

## పాఠశాలకు రంగులు వేయించిన ఉపాధ్యాయులు

**నాగల్‌గిద్ద, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండలంలోని ముక్తాపూర్‌గ్రామంలోని ప్రాథమికపాఠశాలకు ఉపాధ్యాయులు తమ స్వంతడబ్బులతో పాఠశాలభవనానికి రంగులు వేయించి తరగతిగదులను అందంగా అలంకరించారు. తరగతిగదుల్లో రంగురంగుల పెయింటింగ్‌తో బొమ్మలు వేయించడం, పాఠశాలభవనానికి రంగులువేయించి అందంగా బోర్డునురాయించి పాఠశాలను అందంగా ముస్తాబుచేయించారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయుల సేవానిరతిని విద్యార్థులతో పాటు పోషకులు అభినందించారు.